RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

గురు వారం
30-03-2023
సంపుటి - 08,
సంచిక - 283
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# చల్లమల్ల చీకటి ఒప్పందాలు !

## కోమటిరెడ్డి బ్రదర్స్‌తో క్రిష్ణారెడ్డి ములాఖత్ ● రాజగోపాల్‌రెడ్డికి వారధిగా వెంకట్‌రెడ్డి !

### మైనింగ్ సబ్ కాంట్రాక్టు డీల్ ?

రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం చల్లమల్ల మ్యాచ్‌ఫిక్సింగ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీని కోసం ఎం.పి వెంకట్‌రెడ్డి రహస్య మీటింగ్‌లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఓటర్లను బురిడీ కొట్టించేందుకు కోట్లల్లో మైనింగ్ సబ్ కాంట్రాక్టు డీల్‌ను రాజగోపాల్‌రెడ్డి జార్ఖాండ్ మైనింగ్ సైట్‌లో చల్లమల్ల కృష్ణారెడ్డి సబ్ కాంట్రాక్ట్ డీల్‌ను కుదుర్చుకున్నట్లు పొలిటికల్ సర్కిల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం క్రిష్ణారెడ్డి కుట్ర ?

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరుడు రాజగోపాల్‌రెడ్డి బీజేపీ పార్టీ తరపున, పాల్వాయి శ్రావంతి కాంగ్రెస్ పార్టీ తరపున ఉపఎన్నికలో పోటీ చేసిన సంగతి ప్రజలందరికి విదితమే. ఉపఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేసేందుకు వెంకట్‌రెడ్డికి మానవ సంబంధాలు అడ్డు రావడం, కోమటిరెడ్డి బ్రదర్స్ కుతంత్రాలను పసిగట్టిన ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. మరోమారు ఇలాంటి పరిస్థితి పునరావృతం కావొద్దని ప్రస్తుత టీఎస్‌పీసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్లతో కోమటిరెడ్డి బ్రదర్స్ చీకటి ఒప్పందాలకు తెరతీసారని సమాచారం. బీఆర్‌ఎస్ ఓట్లు పదిలంగా ఉండటం, పాల్వాయికి టికెట్ ఇస్తే కాంగ్రెస్ ఓట్లు చీల్చే అవకాశం ఉండకపోవడం, కాంగ్రెస్ ఓట్లు రాజగోపాల్‌రెడ్డికి ప్రాధాన్యం కావడంతో త్రిమూర్తులు కలిసి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తుంది. చల్లమల్లకు బీఫామ్ ఇస్తే బీజేపీ గెలుపు సులువౌతుందనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో పాల్వాయి శ్రావంతిని రాజకీయంగా ఇరుకున పెట్టే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.



హైదరాబాద్,మార్చి29 (సమసమాజం): ఆగమేఘాల మీద చల్లమల్లకు అనుకూలంగా ప్రకటించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం వివాదంగా మారింది. నూతన అధ్యక్షులతో బుధవారం రేవంత్‌ను కలువాలని ఆశించిన చలమల్లకు చుక్కెదురు అయ్యింది. పీసిసి అధ్యక్షుడు రేవంత్‌ను కలిసేందుకు సాధ్యపడకపోవడంతో చల్లమల్ల గురువైన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీర్వాదం పొందేందుకు భువనగిరికి వెళ్లి కలిశారు.

● కోమటిరెడ్డి బ్రదర్స్‌తో చల్లమల్ల చీకటి ఒప్పందం నిజమేనా ?

రాజగోపాల్‌రెడ్డిపై సమరానికి సిద్ధమైన ప్రతిపక్ష అభ్యర్థిగా చల్ల 2వ పేజీలో...



## మహిళా జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్

♦శిబిరాన్ని ప్రారంభించిన సిఎస్ శాంతికుమారి

♦సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



హైదరాబాద్, మార్చి 29 (సమసమాజం): హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార శాఖ కార్యాలయంలో మహిళా జర్నలిస్ట్ లకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపును సీఎస్ శాంతి కుమారి ప్రారంభించగా.. ఈ కార్యక్రమంలో శ్వేత మహంతి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ శిబిరం మార్చి 28 నుంచి ఏప్రిల్ 9 వరకు జరగనుంది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇది అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు ప్రకటించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి మేరకు మహిళా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

## శ్రీరామనవమితో నేడు వైన్ షాపుల బంద్

● బార్లు, లిక్కర్ షాపుల
● మూసివేతకు ఆదేశాలు




హైదరాబాద్, మార్చి 29 (సమ సమాజం): శ్రీరామనవమి తసందర్భంగా నగరంలోని వైన్ షాపులతో పాటు బార్లను గురువారం బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 30న శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్‌లోని మద్యం షాపులను బంద్ చేయాలని పోలీసులు యాజమానులను ఆదేశించారు. శ్రీరామనవమి సందర్భంగా నగరంలో శోభాయాత్ర జరుగుతుంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పండుగ రోజు మద్యం షాపులను బంద్ చేయించనున్నారు. ఉదయం 6 గంటల నుంచి 31వ తేదీ నుంచి ఉదయం 6గంటల వరకు మద్యం షాపులు బంద్ కానున్నాయి. వైన్ షాపులతో పాటు బార్లు, క్లబ్‌లు, పబ్బులు, ÷వ్‌స్టార్ హోటళ్లలోని

## బీఆర్‌ఎస్ పార్టీ కన్నతల్లి లాంటిది

కాపాడుకునే బాధ్యత మనందరిది

పార్టీ కార్యకర్తలకు మంత్రి హరీష్ రావు పిలుపు

సిద్దిపేట, మార్చి 29 (సమ సమాజం): బీఆర్ఎస్ పార్టీ కన్నతల్లి లాంటిది.. కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని పార్టీ శ్రేణులకు



## ప్రజల సమస్యలకు అధికా ప్రాధాన్యం

ఆత్మీయ సమ్మేలనంలో మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 29 (సమ సమాజం): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం




## వందకోట్లకు దావా వేస్తే.. నేనెంతకు వేయాలి

ఉడత బెదరింపులకు భయపడేది లేదు ● కెటిఆర్ లీగల్ నోటీసులపై బండి ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి29(సమ సమాజం): తెలంగాణ మంత్రి కేటీఆర్ పంపించిన లీగల్ నోటీస్‌పై తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. మంత్రి కేటీఆర్ పరువుకే రూ.100 కోట్లయితే 30 లక్షల మంది యువతకు ఎంత మూల్యం చెల్లిస్తారని ఘాటుగా ప్రశ్నించారు. పేపర్ లీక్‌లో తన కుట్ర ఉందన్న కేటీఆర్‌పై ఎంతకు దావా వేయాలని సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే



లేదని, మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని సంజయ్ స్పష్టం చేశారు. కేటీఆర్ నోటీసులపై లీగల్‌గానే ఎదుర్కొంటామని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్ ఉడుత ఊపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులను లీగల్ గానే ఎదురుకుంటామని చెప్పారు. కేటీఆర్ ను మంత్రి వర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ పరువుకే 100 కోట్లు 3వ పేజీలో...

## పేపర్ల లీకేజీపై కొనసాగిన ఆందోళనలు

ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్, మార్చి 29 (సమ సమాజం): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీని నిరసిస్తు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల అందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఎబివిపి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరుద్యోగ దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కమిషన్ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పేపర్ల లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో లేదా విచారణ జరుపాలని తెలిపారు. దీని వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలను, అధికారులను అరెస్ట్ చేయాలన్నారు. గతంలో జరిగిన పరీక్షలను రద్దు చేసి తిరిగి అన్నిటినీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ÷ూఖాఅ ని ప్రక్షాళన 3వ పేజీలో...

## దేశంలో నియంతృత్వ పాలన

## అక్రమార్కులకు అండగా మోడీ

● కార్పోరేట్ దొంగలపై చర్యలకు వెనకడుగు
● లిక్కర్ స్కామ్ పేరుతో కవితకు వేధింపులు
● కెటిఆర్‌పై టిపిఎస్సీ లీకేజ్ ఆరోపణలు దుర్మార్గం
● విపక్షాలపై మండిపడ్డ మండలి చైర్మన్ గుత్తా



నల్లగొండ, మార్చి 29 (సమ సమాజం): దేశంలో నియంత పాలన కొసాగుతున్నదని, ప్రతిపక్షాల గొంతును కేంద్ర ప్రభుత్వం నొక్కుతున్నదని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు దానికి చక్కటి ఉదాహరణ అని చెప్పారు. లక్షల కోట్లు దోచుకున్న కార్పొరేట్ దొంగలపై ఎలాంటి విచారణలు ఉండవు. కానీ లిక్కర్ స్కామ్ అంటూ అభూత కల్పనలతో కేంద్రం దూరాలోచన చేసి, ఎమ్మెల్సీ కవితను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. మంత్రి కేటీఆర్ మీద కూడా కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నల్లగొండలోని తన నివాసంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అద్భుతమైన పనితీరుతో మంత్రి కేటీఆర్.. రాష్ట్రంలో ఐటీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో కేటీఆర్‌కు ప్రమేయం ఉందంటూ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని విపక్షాలపై మండిపడ్డారు. టీఎస్‌పీఎస్సీ స్వతంత్ర సంస్థ అని, కొంతమంది స్వార్థంవల్ల ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి దోషులపై కఠిన చర్యలు చేపట్టిందని వెల్లడించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నిజాయితీ పరుడని, ఆయనపై ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లు ఏంమాట్లాడుతున్నారో వారికే అర్థంకావడం లేదని విమర్శించారు. అసత్యాలు ప్రచారం చేయడమే వారి పనని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ (అఓ ఐఅఖీ) గొప్ప విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వం తెలంగాణకు శ్రీరామరక్ష అని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని విమర్శించారు. అప్రజాస్వామిక విధానాలను బీజేపీ ప్రభుత్వం విడనాడాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను ఇబ్బందులు పెట్టడమే పనిగా పెట్టుకుందని చెప్పారు. గవర్నర్ వ్యవస్థను బీజేపీ భ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్ అసెంబ్లీ పాస్‌చేసిన బిల్లులను పెండింగ్‌లోపెట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ కుటుంబంపై బీజేపీ విషం కక్కడం సరికాదని, కక్ష్య సాధింపు ధోరణి మంచిది 3వ పేజీలో...

## ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి పరీక్షలు

❍పక్కాగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
❍వెబ్‌సైట్ నుంచి హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్
❍ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత ప్రయాణం
❍కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలన్న మంత్రి సబిత



హైదరాబాద్, మార్చి 29 (సమ సమాజం): రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని, 9:35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను అనుమతిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పది పరీక్షల హాల్ టికెట్లను ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపించామని, వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున, పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని

## బంగారం పరుగుకు స్వల్ప ఊరట

కొద్దగా తగ్గిన బంగారం, వెండి ధరలు



ముంబై, మార్చి 29 (సమ సమాజం): బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేనంతంగా పరుగులు పెడుతున్నాయి. బంగారం పదిగ్రాముల ధర 70 వేలకు చేరుకుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో పసిడి, వెండి ప్రియులకు స్వల్ప ఊరట లభించింది. తాజాగా.. బంగారం, వెండి ధరలు తగ్గాయి. బుధవారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.54,500 లుగా ఉండగా..

## భద్రాచలంలో కళ్యాణశోభ

సీతారామ కళ్యాణానాకి భారీగా ఏర్పాట్లు



భద్రాచలం, మార్చి 29 (సమ సమాజం): శ్రీసీతారామలు కళ్యాణ ఉత్సవానికి భద్రగిరి కల్యాణ శోభను సంతరించుకున్నది. ఏటా శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారామచంద్రస్వామి కల్యాణానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 30, 31 తేదీల్లో రాములోరి కల్యాణం, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించనున్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి నేపథ్యంలో భక్తుల కోసం పక్కాగా ఏర్పాట్లు చేశారు. దక్షణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాములోరి కల్యాణ క్రతువులో ఆ మూడు రోజులే కీలక ఘట్టాలు. అలాంటి మధుర ఘట్టాలను తిలకించడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 30న జరగనున్న రామయ్య కల్యాణానికి వేదికను ముస్తాబు చేసారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఏటా రాములోరి కల్యాణాన్ని తిలకించేందుకు తరలి రానున్నారు. గురువారం 3వ పేజీలో...

## సంపాదకీయం

# నలుగురు బంగారు బాక్సర్లు !



పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

ఈ మధ్య కాలంలో దేశంలో రాజకీయ వార్తలకు ఇస్తున్న ప్రాధాన్యం ఇతర అంశాలకు ఇవ్వడం లేదు. పార్లమెంట్ కూడా రాజకీయ అవసరాలకు వేదికగా మారుతోంది. సూరత్ కోర్టు తీర్పు..రాహుల్ గాంధీపై లోక్‌సభ వేటు, ఇంటిని అప్పగించాలని నోటీసులు, దక్షిణాది రాష్ట్రాల ఎన్నికలు ఇవే హైలెట్ అవుతు న్నాయి. ఇస్రో గఘన విజయాలు సాధించినా పెద్దగా ప్రచారం కావడం లేదు. ఇస్రో ఎన్ని విజయాలు సాధించినా వాటి గురించి చర్చించడం లేదు. లిక్కర్ కేసు, అమరావతి రాజదాని గొడవ, ఆదానీ వ్యవహారం లో పడి అన్నీ మరచి పోతున్నారు. పాలకులు కూడా వీటినే హైలెట్ అయ్యేలా చూస్తున్నారు. క్రీడలు కూడా కేవలం క్రికెట్ ఉంటేనే ప్రచారం వస్తోంది. మహిళా క్రికెట్‌కు కూడా అలాంటి అనుభవమే ఉంది. విమెన్స్ ఐపిఎల్ జరుగుతున్నా పెద్దగా ప్రాచుర్యం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా నలుగురు బాక్సర్లు మనకు పసిడి పతకాలు సాధించి పెట్టారు. దేశాన్ని తలెత్తుకుని నిబడేలా చేశారు. మన త్రివర్ణ పతాకాన్ని రెపరెప లాడించారు. ఇది ఆషామాషీ విషయం కాదు. ఏకంగా నలుగురు భారత మహిళలు నాలుగు పతకాలు సాధించడం మనమంతా గర్వంగా భావించాలి. వారి గురించి ప్రచారం చేసుకోవాలి. వారి ప్రయాణం గురించి చర్చించాలి. కానీ అలాంటిదేమీ జరగడం లేదు. నిఖత్ జరీనా,లవ్లీనా బోర్గొహైన్, నీతూ ఘంగాస్, స్వీటీ బూరలు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అగ్రభాగాన నిలబడి యావద్భారతావనిని గర్వంగా తలెత్తుకునే లా చేశారు. వెక్కిరింపులు, అవమానాలు, ఛీత్కారాల నుంచి రాటుదేలిన నిఖత్ జరీన్ మరోసారి తన పంచ్ పవర్ చూపించింది. వరుసగా రెండో ఏడాది విశ్వవిజేతగా అవతరించి భారత బాక్సింగ్ చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ తర్వాత ఒకటికంటే ఎక్కువసార్లు ప్రపంచ టైటిల్ అందుకున్న అరుదైన ఘనత సాధించింది. తన శక్తివంతమైన పిడిగుద్దులతో సామాజిక ప్రతికూలత లను బద్దలుకొట్టి తెలుగుబిడ్డ సాధించిన ఈ విజయం అపూర్వం, చరిత్రాత్మకం. నిఖత్‌తో పాటు మరో ముగ్గురు అమ్మాయిలు ఏకంగా స్వర్ణాలు సాధించడం మామూలు విషయం కాదు. నిజానికి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ వీరిని అభినందించాలి. అందుకు కనీసం ఓ నిముషమైనా కేటాయించి ఉంటే బాగుండేది. అయితే రాజకీయ సునామీని సృష్టించే క్రమంలో ఎత్తులు పైఎత్తులు వేస్తున్న మన నాయకుల కు వీరి విజయం పెద్దగా కనిపించి ఉండదు. ఇన్నాళ్లూ భారత బాక్సింగ్ అనగానే వినిపించిన తొలిపేరు మేరీకోమ్. ఆమె రికార్డు స్థాయిలో ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచి బాక్సింగ్ సామ్రాజ్యానికి రారాణి అనిపించుకుంది. మేరీ తర్వాత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా ఈసారి ఏకంగా నలుగురు అమ్మాయిలు ఒకే వేదికపై విజయ కేతనం ఎగురవేయడం విశేషం. వీరికి ఈ విజయాలు అంత సులువుగా వచ్చినవి కావు. కష్టాలు, కన్నీళ్లను దాటి విశ్వవేదికపై తమ పంచ్ రుచిచూపిన ఈ నలుగురిదీ ఒక్కో స్ఫూర్తిగాథ.

అందరూ కష్టాల కడలిని ఈదుకుంటూ వచ్చిన వారే. వీరెవరికీ పెద్దగా ప్రోత్సాహం దక్కలేదు. అలాగని ప్రభుత్వం కూడా వీరిని ప్రోత్సహించే కార్యక్రమం కూడా చేయలేదు. ప్రభుత్వ ఉద్యోగానికి మూడేళ్లు సెలవుపెట్టి బాక్సింగ్ శిక్షణ సమయంలో నీతు తండ్రి కుమార్తె వెన్నంటే ఉన్నారు. తన కుమార్తె కోసం ఆయన జీవితం త్యాగం చేశారు. ఉద్యోగ సెలవు కారణంగా జీతం రాకపోవడంతో పూట గడవడం కోసం వ్యవసాయం చేస్తూ, కొందరి వద్ద అప్పులు చేసి కుమార్తె కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాడు. హరియాణాలోని భివానీ జిల్లాకు చెందిన నీతు తన విజయంతో తండ్రి త్యాగానికి ప్రతిఫలం అందించింది. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అసోం యువతి లవ్లీనా ఇప్పటికీ తండ్రితో పాటు పొలం పనులు చేస్తూంటుంది. గ్యాస్ సిలిండర్లు మోస్తుంది. ఆమె 2018, 2019 ప్రపంచ టోర్నీల్లో కాంస్యాలు నెగ్గినా, నాలుగేళ్ల తర్వాత

స్వర్ణం సాధించింది. రెండేళ్ల క్రితం సరిగ్గా టోక్యో ఒలింపిక్స్‌కు ముందు తల్లికి శస్త్రచికిత్స జరగగా, తానేమో కరోనా బారిన పడి బాక్సింగ్ శిక్షణకు దూరమైంది. అయినా, ఇంట్లోనే సాధన చేసి ఆ విశ్వక్రీడల్లో కాంస్యం సాధించడం లవ్లీనా పట్టుదల కు నిదర్శనం. ఏదైనా పనిని నువ్వు చేయలేవని ఎవరైనా అంటే చేసి చూపించేదాకా వదలిపెట్టని మొండి తనం స్వీటీ బూరది. హరియాణాకు చెందిన ఈమె తండ్రి మాటను సీరియస్‌గా తీసుకొని బాక్సింగ్‌లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. పూర్తి నిబద్ధతతో కష్టపడే స్వీటీ కెరీర్‌లో ఒక్కోమెట్టు ఎక్కుతూ ఇవాళ ప్రపంచ చాంపియన్ స్థాయికి ఎదిగిన తీరు ప్రశంస నీయం. ఇక బాక్సింగ్‌లో తలపడేందుకు అవసరమైన రింగ్ కూడా సరిగా లేని ఊరు నుంచి వచ్చిన నిఖత్ జరీన్‌ది విభిన్నమైన ప్రస్థానం. ముఖంపై దెబ్బలు తగిలే ఆట అమ్మాయిలకు అవసరమా అంటూ చాలామంది హేళన చేసినా, హెచ్చరించినా పట్టించు కోకుండా ముందుకు సాగిన నిజామాబాద్ బిడ్డ నిఖత్. అవరోధాల ను దాటుకొని, అవమానాలన్నింటినీ భరించిన ఆమె గత ఏడాది ప్రపంచ టోర్నీ విజయంతోనే అన్ని ప్రశ్నల కూ బదులిచ్చింది. ఈమారు దేశ రాజధానిలో నిర్వహించిన మెగా టోర్నీలో మరోసారి విశ్వవిజేతగా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనతో వచ్చే ఏడు పారిస్ ఒలింపిక్స్‌లో తనకో పతకం ఖాయమన్న సందే శాన్ని కూడా ఇచ్చింది. మొత్తంగా వీరి విజయగాథలు నేటి యువతకు స్ఫూర్తి కావాలి. వీరి ప్రస్థానం చూసైనా ప్రభుత్వం ఇలాంటి క్రీడల్లో రాణించాలనుకుంటున్న వారికి శిక్షణను ఇప్పించాలి. వారికి చేయూత ను ఇస్తే రాటుదేలగలరు. నలుగురు స్వర్ణ విజేతలకు కేంద్రం ఆర్థిక సాయం కూడా అందించాలి. తెలంగాణ ప్రభుత్వం నిఖత్ జరీన్‌కు అన్నివిధాలుగా అండగా నిలచింది. అలాంటి ప్రయత్నం ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా చేయాలి. రాజకీయాలతో మునిగి తేలుతున్న పాలకులు ఇలాంటి విజయాల సందర్భం లో అయినా వారిని వెన్నుతట్టి ప్రోత్సహించాలి. పౌరసన్మానం చేయాలి. ఇది వారిలో ఆత్మస్థయిర్యం నింపి మరిన్ని పసిడి పతకాలను ఒడిసిపట్టుకునేందుకు దోహదపడుతుంది.

## మోగిన కర్నాటక ఎన్నికల నగారా

# మే 10న ఒకే దశలో ఎన్నికల నిర్వహణ

మే 10న ఒకే దశలో ఎన్నికల నిర్వహణ

- 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాల ప్రకటన
- ఏప్రిల్ 13వ తేదీన నోటిఫికేషన్ విడుదల
- ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్లకు గడువు
- 80 ఏళ్ల పైబడ్డవారికి, వికాలంగులకు ఓట్ ఫ్రమ్ హోమ్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఇసి రాజీవ్ కుమార్



న్యూఢిల్లీ,మార్చి29(సమ సమాజం): కర్నాటకలో ఎన్నికల నగారా మోగింది. 224 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో మే 10న ఎన్నికలు నిర్వహించనున్నారు. మే 13వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం నేటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. తొలిసారిగా వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్ ప్లీనరీ హాలులో బుధవారం ఉదయం 11.30 గంటలకు కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించారు.ఏప్రిల్ 13వతేదీన ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేస్తామని రాజీవ్ కుమార్ తెలిపారు. కర్నాటక రాష్ట్రంలో మొత్తం 5.21 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఈసీ తొలిసారిగా 'ఓటు ఫ్రమ్ హోం' సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు 'ఓటు ఫ్రమ్ హోం' అవకాశాన్ని వినియోగించుకుని ఇంటి నుంచే ఓటు వేయవచ్చని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించారు. కర్ణాటక శాసనసభ గడువు మే 25వ తేదీతో ముగియనుంది. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 13వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 20వ తేదీ వరకు గడువు ఇచ్చారు. కర్ణాటక అసెంబ్లీలో 224 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. మేజిక్ ఫిగర్ 113 గాఉంది. 2018 ఎన్నికల్లో బీజేపీ 104, కాంగ్రెస్ 80, జెడిఎస్ 37 స్థానాలలో గెలుపొందింది. మధ్యలో జరిగిన ఉప ఎన్నికలతో బీజేపీ బలం 119 స్థానాలకు పెరిగింది. ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ కు 75 ఎమ్మెల్యేలు, జేడీఎస్ 28 ఎమ్మెల్యేలు ఉన్నారు. కర్నాటక రాష్ట్రంలో 36 ఎస్సీ, 15 ఎస్టీ స్థానాలు రిజర్వ్ చేయబడ్డాయి. ఈ క్రమంలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సిఇసి రాజీవ్ కుమార్ మే 10వ తేదీన పోలింగ్ నిర్వహించి మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు కూడా ప్రకటించారు. మొత్తం 5. 21 కోట్ల మంది ఓటర్లకు గాను మొత్తం 58, 282 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 36 ఎస్సీ, 15 ఎస్టీ స్థానాలు ఉండగా ఓటు హక్కు పొందిన 41,312 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నట్లు గుర్తించారు. 80ఏళ్లు పైబడిన వారు ఇంటి నుంచే ఓటు వేసే చాన్స్ తీసుకొచ్చారు. దివ్యాంగులు కూడా ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఇచ్చారు. మహిళల కోసం ప్రత్యేకంగా 13 వందలకు పైగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల్లో ధన ప్రలోభాలను నివారించేందుకు స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. గిరిజన ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ

### సీబీఐ విచారణ జరిపించాలన్న కోమటిరెడ్డి



భువనగిరి,మార్చి29(సమ సమాజం): టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీపై సీబీఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్రహోంమంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. భువనగిరిలో మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ రాజీనామా చేయాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 10 వేలు ఖాళీలు కాగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు. వడగళ్ల వానతో రైతులు నష్టపోతే ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.10వేలు ఎలా సరిపోతుందని కోమటిరెడ్డి ప్రశ్నించారు. భువనగిరిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు 4వేల మంది దరఖాస్తు చేసుకుంటే 2300 మందిని అనర్హులుగా తేల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం తీసుకున్న నిర్ణయంపై దేశం మొత్తం ఆశ్చర్యం వ్యక్తం చేసిందన్నారు. దేశం కుల, మతాలకు అతీతంగా కలిసి ఉండాలని హాథ్‌సే హాథ్ జోడో యాత్రను రాహుల్ చేపట్టారని.. యాత్రలో ఎక్కడా కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరలేదని గుర్తుచేశారు. రాహుల్‌కు అందరూ సంఘీభావం తెలపాలని కోమటిరెడ్డి కోరారు.

# టీఎస్పీఎస్సీ కేసులో దోషులు కెసిఆర్‌కు తెలుసు

### అందుకే సిఎం నోరు మెదపడం లేదు ● విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మార్చి29(సమ సమాజం): టీఎస్పీఎస్సీ కేసులో సీఎం కేసీఆర్‌కు అసలైన నిందితులెవరో తెలుసు అందుకే మాట్లాడడం లేదని బహుజన సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ప్రధాన నిందతుడిగా ఉండాల్సిన వ్యక్తి టీఎస్పీఎస్సీ చైర్మన్‌గా ప్రెస్ మీట్ పెడతాడని సెటైరికల్ కామెంట్ చేశారు. ప్రెస్ మీట్‌లో ఇంటి దొంగల పని అని చెప్పి చేతులు దులుపుకునే పని చేశారని, ప్రవీణ్ కు 103 మార్కులు వచ్చాయని చెప్పి...సెట్ నెంబర్ తప్పు వేసి డిస్ క్వాలిఫై అయినాడని చైర్మన్ చెప్పినట్టు ఆయన గుర్తు చేశారు. గ్రూప్ 1 లో103 మార్కులు వచ్చిన వ్యక్తి సెట్ నెంబర్ ఎందుకు తప్పు వేస్తాడు.. అంటూ మండిపడ్డారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ హాల్ లో టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ – తెలంగాణ విద్యార్థి నిరుద్యోగుల భవిష్యత్ పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయాల కోసం విద్యార్థులను రెచ్చగొడుతున్నారని కొంత మంది అధికార పార్టీ నాయకులు దృష్ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై సీఎం కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదు అని ప్రశ్నించారు. దేశ ప్రధానికి లేని జీతం మన ముఖ్యమంత్రి తీసుకుంటున్నారని, ప్రధాని రూ.3 లక్షల జీతం తీసుకుంటే.. సీఎం కేసీఆర్ రూ.4లక్షల25 వేలు తీసుకుంటున్నాడని విమర్శించారు. ప్రజలు కట్టే టాక్స్‌తో జీతం తీసుకుంటున్న సీఎం కేసీఆర్.. ప్రజలు, నిరుద్యోగుల కోసం ఎందుకు బయటికి వచ్చి మాట్లాడడం లేదని నిలదీశారు. సీఎం కేసీఆర్ కుమారుడు ట్విట్టర్ పిట్ట పచ్చి అబద్దాలు ఆడుతూ, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ చైర్మన్ ను కాపాడేందుకు సిట్ పని చేస్తోందన్న ఆయన.. అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితుల ఓఎంఆర్ షీట్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీలో జరిగింది చిన్న స్కామ్ కాదని, గతంలో బోర్డు ఛైర్మన్ గా ఉన్న ఘంటా చక్రపాణి ఏం అనుకున్న పర్వాలేదు గానీ.. గతంలో జరిగిన పరీక్షలు కూడా లీకైనట్లు తెలుస్తోందని ఆరోపించారు. సిట్ ఇప్పటికీ గ్రూప్ 1 పై విచారణ జరపడం లేదన్న ప్రవీణ్ కుమార్.. ప్రభుత్వ పెద్దల హస్తం లేకుంటే సీబీఐకి కేసు ఇవ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటీ అని నిలదీశారు. అసలైన దొంగలను విడిచి పెట్టి, వేరే వారిని విచారణ చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ అన్నారు. అసలు దొంగలు పంజాగుట్టలో ఉన్నారని, సీబీఐకి కేసు అప్పగిం చేత వరకు నిరుద్యోగులు, విద్యార్థులు పోరాడండి అంటూ పిలుపునిచ్చారు. సిట్ ద్వారా నిరుద్యోగులకు న్యాయం జరగదన్న ఆయన.. ప్రస్తుతమున్న టీఎస్పీఎస్సీ బోర్డు ప్రక్షాళన చేయకుండా పరీక్షలు నిర్వహించడం సాధ్యం కాదని చెప్పారు. ఒక వేళ నిర్వహించినా.. తిరిగి మళ్లీ నిరుద్యోగులు మోసపోతారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు ఐదో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్లు లీక్ కావడం భాదాకరమని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికీ చొప్పున రూ. 50 వేలు ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో టీఎస్పీఎస్సీ పేపర్లు లీక్ కాకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని చెప్పారు. పేపర్ల లీక్ లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలన్న ఆయన.. బీఅర్ఎస్ పార్టీ నాయకుల బంధువులే అనేక మంది టీఎస్పీఎస్సీలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పేపర్ల లీకులపై వెంటనే సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరపాలని ఆకునూరి మురళి డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఎవరూ ఆందోళన చెందవద్దని చెప్పారు.

## మహిళలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్

### 8మందిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

హైదరాబాద్,మార్చి29(సమ సమాజం): ప్రజాప్రతినిధులు, మహిళలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు పాల్పడుతున్న రెండు తెలుగు రాష్ట్రాల్లోని 8 మందిని సీసీఎస్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అట్టాడ శ్రీనివాస రావు, చిరసాని మణికంఠ, బద్దంజి శ్రవణ్, మోతం శ్రీను,పెరిక నాగవెంకట కిరణ్, వడ్లూరి నవీన్, బొల్లి చంద్రశేఖర్, బిల్ల శ్రీకాంత్‌లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. ట్రోలింగ్ లపై 20 కేసులు నమోదు చేసినట్లుగా పోలీసులు వెల్లడించారు. మరో 30 మంది ట్రోలర్స్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మహిళలను కించపరిచే విధంగా ట్రోలింగ్ చేస్తున్నట్లుగా తెలిపారు. సబ్ స్రైబర్స్, వ్యూస్ కోసం ఇలా చేస్తున్నారని వెల్లడించారు. ఈ మధ్య ఎమ్మెల్సీ కవితపై ఎక్కువగా ట్రోలింగ్ జరిగినట్లుగా గుర్తించామని అన్నారు. మహిళల ఫోటోలను అసభ్యంగా తయారు చేసి సోషల్ మీడియాలో పెడుతున్నారని పోలీసులు తెలిపారు. ప్రభుత్వంలోని పెద్దలపైనా కూడా మార్ఫింగ్ ఫోటోల పెట్టి ట్రోలింగ్ చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా మహిళలను కించపరిచే విధంగా ట్రోల్స్, మీమ్స్ చేస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని సైబర్ క్రైమ్ డీసీపీ స్నేహా మెహ్రా తెలిపారు.

## ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

రంగారెడ్డి,మార్చి29(సమ సమాజం): శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో బంగారం పట్టుకున్నారు. రూ.70 లక్షల విలువ చేసే 1100 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. దీనిలో భాగంగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. బంగారాన్ని క్యాప్సూల్స్‌లో నింపి పొట్టలో దాచి తరలించే యత్నం చేసిన కేటుగాడు. కస్టమ్స్ అధికారులు నిర్వహించిన స్క్రీనింగ్‌లో బంగారం బయట పడింది. మరో ప్రయాణీకుడి లగేజ్ బ్యాగ్ లో అక్రమ బంగారాన్ని గుర్తించారు. ఇద్దరు దుబాయ్ ప్రయాణికులపై కస్టమ్స్ అధికారులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాముడు ఆదర్శ పురుషుడు

### మనుషిగా జీవించాడంటే ఆశ్చర్యం



భద్రాచలం,మార్చి29(సమ సమాజం): ఒకే మాట, ఒకే బాట, ఒకే భార్య.. మాట తప్పని వైనం, మడమ తిప్పని శౌర్యం.. ప్రతి మనిషిలోనూ ఉండాల్సిన లక్షణాలు. వీటన్నింటీ ప్రతిరూపమే పరమపావన మూర్తి శీరామచంద్రమూర్తి. దేవుడిగా కాకుండా ఓ మనిషిగా ఆయనను చూస్తే అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటాడు. అంతటి మహాపురుషుడు ఈ భూమిపై తిరిగాడంటే ఆశ్చర్యమేస్తుంది. హిందూ తిథుల ప్రకారం చైత్ర శుద్ధ నవమినాడు శ్రీరాముడి వివాహం జరిగిందని, ఆ రోజే ఆయన పట్టాభిషేకం జరిగిందని ప్రతీతి. అందుకే శ్రీరామ నవమిని దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకుంటారు. రామాణయం గురించి ప్రతి ఒక్కరికి తెలిసినా.. ఆ మహాగాథను ఎన్నిసార్లు విన్నా.. మళ్లీ మళ్లీ వినాలని అనిపిస్తుంటుంది. పురాణాల ప్రకారం రాముడు త్రేతాయుగానికి చెందినవారు. దాదాపు 10 వేల సంవత్సరాల క్రితం ఆయన జననం జరిగిందని కొంతమంది చెబుతారు. ఆ సమయంలో సూర్యుడు అత్యంత ప్రకాశంవతంగా కనిపించడాని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ రాముడు పితృవాక్యపరిపాలకుడు. తన తండ్రి మాటను జవదాటేవాడే కాదు. తండ్రిచ్చిన మాటకు కట్టుబడి సతీమేతంగా, సోదరుడి లక్ష్మణుడితో కలిసి 14 ఏళ్ల వనవాసం చేశాడు. రామ బాణానికి కూడా ఎంతో విశిష్టత ఉంది. ఇది ఎంతో శక్తివంతమైంది. ఒక్కసారి సంధిస్తే అది రాజ్యంలోని మొత్తం సైన్యాన్ని సమూలంగా సంహరించగలదు. సీతమ్మను అపహరించిన రావణుడిని యుద్ధంలో సంహరించిన పిమ్మట శ్రీరాముడు తిరిగి అయోధ్యకు చేరుకొని పట్టాభిషిక్తుడవుతాడు . అనంతరం 11 వేల సంవత్సరాల పాటు రాజ్యాన్ని పరిపాలించాడని ప్రతీతి. సంపూర్ణ శాంతి, శ్రేయస్సు కోసం అయోధ్యను పరిపాలించాడు. తన రాజ్యంలో ఎవ్వరికీ కష్టాలనేవి ఉండేవి కాదట. దొంగతనం, కరవులు ఊసే లేదని చెబుతారు. తన పాలనలో ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో హాయిగా జీవించేవాడట. ఆయన పాలనలో వర్షాలు సరైన సమయంలో పడేవట. నెలలో మూడు సార్లు కురవడం వల్ల పంటలు బాగా పండి రాజ్యం సశ్యామలంగా ఉండేదట. అందుకే రాముడి పాలనా కాలాన్ని రామరాజ్యం అంటారు. శరీ రామ నవమి నాడు సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఆ రోజే జరిగిందని చెబుతారు. అందుకని దేశవ్యాప్తంగా శ్రీరామ కళ్యాణం నిర్వహిస్తారు. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతుంటారు. రోగాల నుంచి విముక్తి లభిస్తుంది.

## చల్లమల్ల చీకటి ఒప్పందాలు

### కోమటిరెడ్డి బ్రదర్స్‌తో క్రిష్ణారెడ్డి ములాఖత్

(మొదటి పేజీ తరువాయి)

మల్లకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీర్వాదాలు ఇవ్వడం సాధారణంగా సొంత పార్టీ నేత కాబట్టి ఆశీర్వాదాలు ఇచ్చారని భావిస్తాం. కాని అందుకు భిన్నంగా ఈ వ్యవహారాన్ని చూడాస్సివస్తుంది. గత ఉప ఎన్నికలో పాల్వాయి శ్రావంతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నప్పుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి టి కాంగ్రెస్ స్టార్‌క్యాపీనియర్ హెూదా లో ఉన్నారు. అయినా తమ్ముడు రాజగో పాల్‌రెడ్డి బీజేపీ పార్టీ తరఫున పోటీ చేశాడు కాబట్టి కాంగ్రెస్ పార్టీ కంటే మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇస్తానని తప్పించుకు తిరగడమే కాకుండా మా తమ్ముని ఓట్లు వెయ్యండి అని ప్రచారం చేశారు. సరిగ్గా ఇదే తరహాలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్లమల్ల కృష్ణారెడ్డి బరిలో నిలుస్తే, బీజేపీ పార్టీ అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డి పోటీలో ఉన్నప్పుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎటువైపు సపోర్టు చేస్తాడు అనేది ఆలోచించదగ్గ అంశం. తప్పనిసరిగా రాజగోపాల్‌రెడ్డికి సపోర్ట్ చేసే అవకాశం లేకపోలేదు.

**● కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మద్ధతుకు గల కారణం**

ఈ సారి తమ్ముడిని గెలిపించేందుకు చల్లమల్లను బరిలో దింపితే చివరి క్షణాల్లో రాజగోపాల్‌రెడ్డికి ఓట్లు వెయ్యాలని సూచించి గెలుపుకు దోహదపడాలని రిక్వెస్ట్ చేసినట్లు సమాచారం. ఇలా చేయడం ద్వారా చల్లమల్లకు మైనింగ్ కాంట్రాక్టులు ఇస్తామని ఎర వేసినట్లు సమాచారం.

**● కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మిని బరిలోకి**

పరిస్థితులు అనుకూలంగా లేని పక్షంలో రాజగోపాల్‌రెడ్డికి బదులుగా తన భార్య లక్ష్మిని బరిలో నిలబెట్టే అవకాశం ఉండటంతో శ్రావంతికి బదులుగా చల్లమల్ల నిలబడితే కాంగ్రెస్ ఓట్లు బీజేపీకి పడేందుకు పలు రకాల ఆఫర్‌లు చల్లమల్లకు ఇస్తున్నట్లు పుకార్లు చెక్కర్లు కొడుతున్నాయి.

**● చల్లమల్లకు సబ్‌కాంట్రాక్టులు**

చల్లమల్లకు, రాజగోపాల్‌రెడ్డికి మధ్య సందీ కుదుర్చేందుకు వారధిలా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పలు రహస్య మీటింగ్‌లు జరిగినట్లు సమాచారం. ఎట్లాగైనా మునుగోడు సీటును గెలవాలని అందుకు జార్కండ్ మైనింగ్ సబ్ కాంట్రాక్ట్‌ను ఇచ్చేందుకు చెల్లమల్లకు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మునుగోడు కాంగ్రెస్‌ను గంప గుత్తగా అమ్మెందుకు త్రిమూర్తులు రహస్య సమావేశాలు ఏర్పటు చేసుకున్నట్లు తెలుస్తుంది.

**● ఎం.పీగా రాజగోపాల్‌రెడ్డి ప్రయత్నం**

రాజగోపాల్‌రెడ్డికి ప్రత్నమ్నాయంగా భువన గిరి పార్లమెంట్ నియోజకవర్గం పై పట్టుంది. తనకు పట్టున్న పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఈసారి ఎం.పీగా పోటీ చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

కోమటిరెడ్డి బ్రదర్స్‌కు కోవర్టుగా పని చేసే చల్లమల్ల కృష్ణారెడ్డిని నమ్మి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మోసపోవడం ఖాయం అన్నట్లుగా కనిపిస్తుందని సీనియర్ కార్యకర్తలు వాపోతున్నారు.. కోమటిరెడ్డి స్వలాభాలకోసం, తన కాంట్రాక్టు వ్యాపారాల కోసం ఆలోచించే చల్లమల్లను నమ్మొద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. చల్లమల్ల వర్గం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంది.

# మహిళా జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్



(మొదటి పేజీ తరువాయి) ఏర్పాటు చేశామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఇంట్లో అందరి గురించి పట్టించుకునే మహిళలు వారి ఆరోగ్యంపై మరీ తీవ్రంగా ఉంటే తప్ప శ్రద్ధ పెట్టరన్నారు. మహిళలు 35 ఏళ్ల తర్వాత కచ్చితంగా జనరల్ హెల్త్ చెక్ అప్ లు చేయించుకోవాలని సీఎస్ సూచించారు. జర్నలిస్ట్ లు సవాళ్ళతో కూడిన ఉద్యోగాలు చేస్తారన్న ఆమె... వారికోసమే ఈ క్యాంప్ ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. చెక్ అప్ చేసిన రోజే రిపోర్ట్స్ అందచేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రాష్ట్ర స్థాయి అక్రిడేటెడ్ మహిళా జర్నలిస్టులతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నుంచి అక్రిడిటేషన్ పొందిన మహిళా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఎస్ శాంతి కుమారి చెప్పారు. జిల్లాలకు చెందిన అక్రిడేటెడ్ మహిళా జర్నలిస్టులకు ఆయా జిల్లా కేంద్రాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం హెల్త్ ఇనిషియేటివ్ తీసుకొని దేశంలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. సీఎం కేసీఆర్ కిట్ వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీస్ పెరగడంతో పాటు సిజేరియన్స్ తగ్గాయని తెలిపారు. మోర్టాలిటీ, ఫెర్టాలిటీ రేట్ తగ్గిందన్న ఆమె.. ఈ విషయంలో దేశంలో మూడో స్థానంలో ఉన్నామని చెప్పుకొచ్చారు. కంటి వెలుగు వరల్డ్ లా÷-జ్గ÷స్ట్ ఐస్ స్క్రీనింగ్ ప్రోగ్రామని, ఫస్ట్ ఫేజ్ లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేశామన్న ఆమె... 45లక్షల మందికి కళ్ళ జోడ్లు అందించామని స్పష్టం చేశారు. సెకండ్ ఫేజ్ లో 1.80 లక్షలు మందికి పైగా కంటి పరీక్షలు చేసి 70 లక్షల మందికి పైగా కళ్ళ జోడ్లు ఇచ్చామన్నారు. ఈ మెడికల్ క్యాంపును మహిళందరూ ఉపయోగించుకొని, ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని సూచించారు. అక్రిడేటెడ్ మహిళా జర్నలిస్టులకు మార్చి 28 నుంచి పది రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని రాష్ట్ర వైద్యారోగ్య కమిషనర్ శ్వేత మహంతి చెప్పారు. ఈ కాంప్రహెన్సివ్ హెల్త్ చెకప్ లో రక్త పరీక్ష , బ్లడ్ షుగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొ÷ల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, విటమిన్ బి12, డి3 మొదలైన డయాగ్నోస్టిక్స్ పరీక్షలు , ఈసీజీ , ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మియర్, స్క్రీనింగ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, కంటి స్క్రీనింగ్ , దంత పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు మొదలైన పరీక్షలు చేయనున్నారని స్పష్టం చేశారు. మహిళా జరలిస్ట్ లు వారి బిజీ షెడ్యూల్ వల్ల హెల్త్ మీద ఫోకస్ పెట్టడం లేదని, దీని వల్ల థైరాయిడ్, విటమిన్ డి,బి12, డెఫిషియన్సీ బారిన పడుతు న్నారని తెలిపారు. మహిళా జర్నలిస్ట్ లందరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.

# శ్రీరామనవమితో నేడు వైన్ షాపుల బంద్


(మొదటి పేజీ తరువాయి)




బార్ రూమ్‌లను కూడా క్లోజ్ చేయాలని హైదరాబాద్ పోలీసులు ఆదేశించారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటుచేసుకోకుండా శ్రీరామనవమి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మద్యం షాపులను మూసివేయించనున్నట్లు స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి వైన్ షాపులు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించారు. అలాగే బ్లాక్ మార్కెట్‌లో కూడా మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తాము ఎక్కడికక్కడ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తామని పోలీసులు తెలిపారు. అయితే శ్రీరామనవమి వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరుగుతాయి. ఉదయం నుంచి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి కనిపిస్తాయి. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే పండుగ రోజు నగరంలో శోభాయాత్ర ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు.

# బంగారం పరుగుకు స్వల్ప ఊరట

(మొదటి పేజీ తరువాయి) 24 క్యారెట్ల గోల్డ్ ధర 59,450 గా ఉంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.210, 24 క్యారెట్లపై రూ.240 మేర పెరిగింది. మార్కెట్లో కిలో వెండి ధర రూ.300 మేర పెరిగి రూ.73,000లుగా కొనసాగుతోంది. అయితే, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకోండి.. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,650 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,600గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,500, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,450, చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.55,100, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,110, కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.54,500, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,450, బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,550, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,500, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,500, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,450 లుగా కొనసాగుతోంది.



హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.54,500 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.59,450 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.54,500, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,450, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.54,500, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.59,450 లుగా కొనసాగుతోంది.

# బీఆర్ఎస్ పార్టీ కన్నతల్లి లాంటిది



(మొదటి పేజీ తరువాయి) మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కార్యకర్తల మధ్య చిన్నచిన్న విభేదాలు ఉంటే మాట్లాడకుందాం.. కేసీఆర్ నాయకత్వాన్ని దేశ వ్యాప్తంగా బలపరచడానికి పార్టీ శ్రేణులందరూ సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ గులాబీ జెండాను నంగునూరు నుంచే ప్రారంభించారు. అందుకే ఈ సమావేశాలు ఇక్కడ ప్రారంభించామని తెలిపారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని పేర్కొన్నారు. సిద్దిపేట పేరును కేసీఆర్ ఆకాశమంతా ఎత్తుకు తీసుకెళ్లాడు అని చెప్పారు. నాడు కరెంట్ ఉంటే వార్త, నేడు పోతే వార్త అయిందన్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పాలనలో లంచాలు ఇస్తేనే ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు బిస్కెట్ల మాదిరిగా ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రూ. 200 కోట్లు ఖర్చుపెట్టి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ద్వారా 18 వేల ఎకరాల్లో ఈ మండలంలో వరిసాగు చేశారని, ఈ పనులకు ఛత్తీస్‌గఢ్ నుండి కూలీలు వస్తున్నారని తెలిపారు. మనకు అల్లావుద్దీన్ దీపం కాదు కేసీఆర్ అనే దీపం ఉన్నాడు. కనుక అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. బీజేపీ అంబానీ, అదానీ ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తే, కేసీఆర్ రైతుల ఆదాయం పెంచుతున్నాడని హరీశ్‌రావు తెలిపారు. రైతులు కారులో వచ్చే కాలం రావాలి అనేది నా ప్రయత్నం అది దగ్గరలోనే ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ నీల్లు,నియామకాలు అన్న నినాదంతో సాగుతున్నామని అన్నారు. కెసిఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్ల పొలాలకు నీరు చేరిందని, భూగర్భ జలాలు పెరగియాని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తున్న నేత కెసిఆర్ అని అన్నారు.

# ప్రజల సమస్యలకు అధికా ప్రాధాన్యం



(మొదటి పేజీ తరువాయి) అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. దళిత బంధు క్రింద ఒక్కో లబ్దిదారుడికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. గుండె, కిడ్నీ తదితర ఆపరేషన్లను ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉచితంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని వెల్లడించారు. మతాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దుర్మార్గమని బీజేపీ పార్టీపై మండి పడ్డారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు.ప్రజల కోసం పనిచేసే వారిని ఆదరిస్తే లాభం జరుగుతుందని, నిరంతరం ప్రజల మధ్య ఉండే వారిని ఓడిస్తే నష్టపోయేది ప్రజలేనని జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ తెలిపారు.

# పేపర్ల లీకేజీపై కొనసాగిన ఆందోళనలు



(మొదటి పేజీ తరువాయి) చేయాలని చెప్పారు. విద్యార్థుల దీక్ష నేపథ్యంలో ఆర్ట్స్ కాలేజీ ముందు భారీగా పోలీసులు మోహరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి ఉద్యమకారులపై అణచివేత ధోరణిని అవలంబిస్తోందని మరోవైపు వరంగల్ కేయు జేఏసీ నేతలు ఆరోపించారు. ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ, విద్యార్థి, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి, నిరుద్యోగ ఉద్యమకారుల సంఘర్షణ సభ నిర్వహించేందుకు నిర్ణయించామని..కానీ అనుమతి ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అయినా తాము న్యాయ పోరాటం చేసి సభ నిర్వహిస్తామని కేయు జేఏసీ నేతలు చెబుతున్నారు. పేపర్ లీకేజీకి నిరసనగా కుత్బుల్లాపూర్ లోని ఐడీపీఎల్ చౌరస్తాలో ఏబీవీపీ కార్యకర్తల దీక్ష చేపట్టారు. పేపర్ లీకేజీ కుంభకోణం వెనుక ఉన్న అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం ఎన్ని పరీక్షల పేపర్లు లీకేజీ చేశారో ఆయా పరీక్షలను రద్దు చేసి మళ్లీ పరీక్షలను నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని ఏబీవీపీ నేతలు వెల్లడించారు. సిట్టింగ్ జడ్జిచే లేదా సిబిఐతో విచారణ జరిపించాలని నిరసన తెలిపారు. ప్రశ్న పత్రాలు లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు నేతలు.

# ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి పరీక్షలు



(మొదటి పేజీ తరువాయి) కోరారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు వాటిని మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించ వచ్చని సూచించారు. ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు లోను కాకుండా సంసిద్ధం కావాలని సూచించారు. పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి, వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలతో పాటు ఉపాధ్యాయు లకు, తల్లిదండ్రులకు ఉందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు హాజరవుతున్న పది పరీక్షలను పారదర్శకం గా, సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, 2,652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. హాల్‌టికెట్లను సంబంధిత పాఠశాలలకు ఇప్పటికే పంపటం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులే స్వయంగా డౌన్?లోడ్ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పరీక్షా పేపర్లను 11 నుంచి 6 పేపర్లకు కుదించడం జరిగిందని, సైన్స్ పరీక్షా రోజున భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రంకు సంబంధించి ప్రశ్నా పత్రాలను, జవాబు పత్రాలను విడివిడిగా అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తాము చదివిన పాఠశాలలకు సమీపంలోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రోజు వారి పరీక్షల నిర్వహణ చేయడం కోసం జిల్లా వారీగా ప్రత్యేకంగా పరిశీలకులను నియమిస్తున్నా మన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే సౌకర్యం కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా శాఖ సంచాలకురాలు శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కళ్యాణశోభ

(మొదటి పేజీ తరువాయి) రాములోరి కల్యాణం నిర్వహిస్తారు. సుప్రభాత సేవ,తిరువారాధన నివేదన, శాత్తుమురై, మూలవరులకు అభిషేకం, అలంకారం, తరవాత మధ్యాహ్నం వరకు సర్వదర్శనం, శీఘ్ర దర్శనం, కల్పిస్తారు. 8 నుంచి 9 గంటల వరకు శ్రీస్వామివారికి ధ్రువమూర్తుల తిరుకల్యాణం చేస్తారు. ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు శ్రీసీతారామ ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా కల్యాణ మంటపానికి తీసుకెళ్తారు. 10:30 నుంచి 12:30 గంటల వరకు కల్యాణ మంటపంలో సీతారాముల తిరుకల్యాణం నిర్వహిస్తారు. . మధ్యాహ్నం 12:30 నుంచి 1 గంట వరకు ఉత్సవ మూర్తులను కల్యాణ మంటపం నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు. 1 నుంచి 2 గంటల వరకు మధ్యాహ్నిక ఆరాధన, రాజభోగం, 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సర్వదర్శనం, శీఘ్ర దర్శనం ఉంటుంది. శుక్రవారం సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 4 నుంచి 4:30 గంటలకు తలుపులు తీస్తారు. సుప్రభావత సేవ, 4 నుంచి 6:30 గంటలకు ఆరాధన, నివేదన, శాత్తుమురై, 6 నుంచి 9:30 గంటల వరకు సర్వదర్శనం, 9:30 నుంచి 10:30 గంటల వరకు శ్రీసీతారామ ఉత్సవ మూర్తులకు ఆలయం నుంచి ఊరేగింపు, కల్యాణ మంటపానికి తీసుకెళ్తారు. 10:30 నుంచి 12:30 గంటల వరకు మహాపట్టాభిషేకం, మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు ఉత్సవ మూర్తులను కల్యాణ మంటపం నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు. శుక్రవారం కల్యాణ మంటపంలో మహాపట్టాభిషేకం జరగనున్నది. జంటకు వెయ్యి రూపాయలు ప్రవేశ రుసుం నిర్ణయించారు. మిగిలిన సెక్టార్ల అన్నింటిలో ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. భక్తులకు కల్యాణ మంటంలో మంచినీరు, మజ్జిగ ఉచితంగా ఇస్తారు. యాత్రికులు గోదావరిలో స్నానాలు చేసేందుకు హద్దులు దాటి లోపలి వెళ్లరాదు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. చిన్నపిల్లల జేబులో చిరునామా, ఫోన్ నంబర్ల చిట్టీలను ఉంచాలని పోలీసులు సూచించారు. తప్పిపోయిన పిల్లల విచారణ లేక పోలీస్, సమాచార కేంద్రాలు, చిన్నారుల కేర్ సెంటర్లలో అప్పగించాలన్నారు. గతంతో పోలిస్తే భద్రాచలం రూపురేఖలు మారిపోయాయి. ఈ సారి కల్యాణానికి భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా మిథిలా ప్రాంగణానికి చేరుకునేలా సమాచార శాఖ రూట్‌మ్యాప్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చింది. పార్కింగ్ స్థలాలను గుర్తించేలా ఏర్పాట్లు చేసింది. తలంబ్రాలు, ప్రసాద కౌంటర్లు సిద్ధం చేసింది. బస్సులు, రైళ్ల వివరాలను విడుదల చేసింది.

# వందకోట్లకు దావా వేస్తే.. నేనెంతకు వేయాలి

(మొదటి పేజీ తరువాయి) అయితే 30లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైందన్నారు. మరి వాళ్లకు ఎంత మూల్యం చెల్లిస్తావో చెప్పాలన్నారు. నిరుద్యోగులకు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. అమెరికాలో చిప్పలు కడిగే స్థాయి నుంచి కేటీఆర్ కు వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని సంజయ్ డిమాండ్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే 15 మందిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఏఈ ప్రశ్నాపత్రాన్ని నిందితులు డాక్యా అండ్ గ్యాంగ్ బ్లాక్ టికెట్ల మాదిరిగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేయడానికి పెట్టిన ఖర్చును తిరిగి సమకూర్చుకునే క్రమంలో చెయిన్ ప్రాసెస్‌లో కొనుగోలు పెట్టినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. షాద్‌నగర్‌కు చెందిన రాజేంద్రకు రూ.10 లక్షలు ఒప్పందం కింద డాక్యా ఏఈ పేపర్ అమ్మినట్లు తెలిసింది. ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టి ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేసిన రాజేంద్ర.. ఆ పేపర్‌ను వేరొకరికి విక్రయించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఒకరి నుంచి ఒకరికి దాదాపు వంద మందికి ప్రశ్నాపత్రం చేరినట్లు భావిస్తున్నారు. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు అనుమానిస్తున్నారు. కాగా రేణుక, డాక్యా నుంచి అత్యధికంగా పాలమూరు పరిసర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులకు పేపర్ వెళ్లినట్లుగా అధికారులు గుర్తించారు.

# ఘనంగా ఎడ్యుస్మార్ట్ సూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు

**రంగారెడ్డి, మార్చి 29 (సమ సమాజం):** మునుగనూర్ పరిధిలోని ఎడ్యుస్మార్ట్ స్కూల్ 10 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ స్కూల్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2013వ సంవత్సరంలో మొదలు పెట్టిన మా స్కూల్ ప్రస్థానం విజయవంతంగా నడుపుతూ, మెరుగైన ఫలితాలను రాబడుతూ విద్యార్థిని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా జరిగాయి. స్కూల్



ఉపాధ్యాయిని, ఉపధ్యాయులు, విద్యార్థిని, వి ద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలో నియంతృత్వ పాలన

(మొదటి పేజీ తరువాయి)కాదని సూచించారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని మండలి చైర్మన్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు బహుశా దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని మండలి మాజీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దళితబంధుపై సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమని అన్నారు. రైతుబంధు చేపట్టిన సమయంలోనూ విమర్శలు చేసిన వారు ఇప్పుడు పొగడుతున్నారని అన్నారు. ఇలాంటి పథకాలతో అట్టడుగున ఉన్నవ ఆరిని ఆదుకోవాలన్న సంకల్పం చాలా గొప్పదన్నారు. ఇవన్నీ కేవలం తెలంగాణ ఏర్పడ్డ తరవాత మాత్రమే సాధ్యమవుతున్న పథకాలుగా గుర్తించాలని అన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పథకాలు అమలు కాలేదన్నారు. రైతుబంధు, రైతుబరోసా, మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీ, గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ..ఇలా అనేకానేక కార్యక్రమాలన్నీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేవిగా గుర్తించాలన్నారు. తెలంగాణ ఏర్పాటు లక్ష్యం ఇదేనని అన్నారు. వీటిని చిన్నవిగా చేసి కాంగ్రెస్,బిజెపిపుల రాజకీయ విమర్శలు చేస్తున్నాయని అన్నారు. కేవలం అధికారమే పరమావధిగా అవి ప్రచారం చేస్తున్నాయని అన్నారు. వారి పాలనలో ఈ కార్యక్రమాలు ఎందుకు చేయలేక పోయారో ప్రజల ముందు వివరించాలని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు వ్యవసాయం అంటే గిట్టుబాటు కానిదిగా, దండగగా ఉండేనని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని పండగగా మార్చేందుకు సిఎం కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని గుత్తా అన్నారు. ఇప్పుడు రైతు పంట పెట్టుబడి కోసం ఎవరివైపు చూడకుండా ఉండేందుకు ఎకరానికి పదివేలు ఏటా రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఇంత వరకు రైతుకు పంట పెట్టుబడి ఇచ్చిన ప్రభుత్వంగానీ, నాయకులుగానీ లేరన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పంట పెట్టుబడి పథకంవైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో రుణమాఫీ చేశారని, వ్యవసాయానికి కనీసం రెండు గంటలు కూడా కరెంటు రాని పరిస్థితిని మార్చి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారని, కోటి ఎకరాలను మాగాణాగా మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారని అన్నారు. రైతులకే కాకుండా పేదింట్లో ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కావద్దని మొదట్లో 51వేల రూపాయలు ఇచ్చారని, అది సరిపోదని దానిని 75వేల రూపాయలకు పెంచారని, అదీ చాలడం లేదని ఇప్పుడు లక్షా 116 రూపాయలను ఇస్తున్నారన్నారు. పేదింట్లో ఆడపిల్ల గర్భం దాల్చితే ప్రసవం అయ్యే వరకు పని చేయాల్సి వస్తుందని గుర్తించిన సిఎం కేసిఆర్ ఇక అలాంటి పరిస్థితి ఉండొద్దని ప్రసవానికి మూడు నెలల ముందు, ప్రసవం తర్వాత మూడు నెలల వరకు నెలకు 2000 రూపాయల చొప్పున ఆరు నెలల పాటు 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే అదనంగా 1000 రూపాయలు కలిపి 13వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా తల్లిబిడ్డలను అమ్మఒడి వాహనంలో ఇంటి దగ్గర దించుతున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు. కెసిఆర్ కిట్ పథకంతో మరింత భరోసా ఇచ్చారని అన్నారు. ఇంతటి మంచి పథకాలు అమలు చేస్తున్న సిఎం కేసిఆర్ ను నిండు మనసుతో దీవించాలని కోరారు. దళితబందు కూడా ఇలాగే వారి జీవితాల్లో మార్పులు తీసుకుని వచ్చి..వారిని ఉన్నతంగా నిలుపుతుందనడంలో సందేహం లేదన్నారు. వారు చిన్న వ్యాపారాలుగా ఎదుగుతారని అన్నారు.

# ఐపిఎల్ మ్యాచ్‌లకు రోహిత్ దూరం

## సూర్యకుమార్‌కు జట్టు సారధ్య బాధ్యతలు

ముంబై,మార్చి29(సమ సమాజం): క్రికెట్ ఫ్యాన్స్ లో ఇప్పటికే ఐపీఎల్ హడావిడి మొదలయింది. ముంబై అభిమానులకు సీజన్ మొదలవక ముందే మేనేజ్మెంట్ ఓ చేదు వార్తను ప్రకటించింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ జట్టుకు దూరం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అతని స్థానంలో సూర్య కుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ముగియడంతోనే డబ్ల్యూటీసీ ఫైనల్ ఆ తర్వాత వన్డే ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో తనపై అదనపు భారం, గాయాల బెడద తగ్గించుకోవడం కోసం రోహిత్ శర్మ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రోహిత్ మ్యాచ్ లు ఆడనప్పుడు డగౌట్ లో కూర్చొని టీంను, సారథిని గైడ్ చేస్తాడని ముంబై మేనేజ్మెంట్ వివరించింది. ఇప్పటివరకు ముంబైని ఐదు సార్లు ఛాంఫియన్ గా నిలబెట్టిన రోహిత్ ముంబై జట్టుకు దూరం కావడం పెద్ద సవాల్. ఆ జట్టు ఈ సీజన్ లో ఎలా రాణిస్తుందో చూడాలి. అయితే, గతేడాది ఐపీఎల్ సీజన్ లో ముంబై దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్ లో చివరి స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే.




# హైదరాబాద్ జట్టుకు పెద్ద షాక్

## ప్రారంభ మ్యాచ్‌కు దూరంగా సౌతాఫ్రికా ప్లేయర్లు




హైదరాబాద్,మార్చి29(సమ సమాజం): ఐపీఎల్ సందడి మొదలయింది. మరో రెండు రోజుల్లో ఐపీఎల్ నయా సీజన్ మొదలవనుంది. ఈ క్రమంలో సీజన్ మొదలవకముందే ఒక్కో జట్టుకు వరుస షాక్ తగులుతోంది. తాజాగా హైదరాబాద్ హోం టీం.. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు పెద్ద షాక్ తగిలింది. ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్ లకు సౌతాఫ్రికా ప్లేయర్లు దూరం కానున్నారు. ఐసీసీ వన్డే వరల్డ్ కప్ కు అర్హత సాధించాలంటే నెదర్లాండ్స్ తో జరిగే వన్డే సిరీస్ ను తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈనెల 31, ఏప్రిల్ 2న నెదర్లాండ్స్ లో జరిగే సిరీస్ కీలకం కావడంతో సౌతాఫ్రికా పూర్తిస్థాయి టీంతో బరిలోకి దిగే ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో సన్ రైజర్స్ కెప్టెన్ మార్క్రమ్, బౌలర్ క్లాసెన్, జాన్సన్ ఐపీఎల్ తొలి మ్యాచ్ లకు అందుబాటులో ఉండరనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ జాబితాలో డికాక్(లక్నో), మిల్లర్ (గుజరాత్), రబడా(పంజాబ్), నోర్జే(ఢిల్లీ), ఎంగిడి(ఢిల్లీ), సిసంద (చెన్నై) ఉన్నారు. వీళ్లంతా తమ జట్లకు తొలి మ్యాచ్ లకు దూరం అవనున్నారు.

# ఐపిఎల్ ప్రారంభ వేడుకలు

## సందడి చేయనున్న తమన్నా, రష్మిక




అహ్మదాబాద్,మార్చి29(సమ సమాజం): ఐపీఎల్ 2023 ప్రారంభ వేడుకులకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కాబోతుంది. మార్చి 31 సాయంత్రం 6 గంటలకు మొదలయ్యే ఐపీఎల్ ప్రారంభ వేడుకల్లో మిల్క్ బ్యూటి తమన్నా ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతుంది. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు ట్విటర్ వేదికగా స్పష్టం చేశారు. పుష్ప బ్యూటీ ..శ్రీవల్లి కూడా ఐపీఎల్ వేడుకల్లో హాట్ ఫర్ఫామెన్స్ ఇవ్వబోతుంది. రష్మిక మంధాన కూడా..ఐపీఎల్ ప్రారంభ వేడుకల్లో సందడి చేయనుంది. పుష్ప సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిన రష్మిక..ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో అదే సినిమాలోని సాంగ్స్ కు డ్యాన్స్ చేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2023లో నందమూరి నటసింహం బాలకృష్ణకూడా సందడి చేయబోతున్నారు. ఇప్పటికే హీరోగా అలరిస్తున్న బాలకృష్ణ...ఓ టాక్ షోలో హోస్టుగా సత్తా చాటి ప్రేక్షకులతో మెప్పించారు. ప్రస్తుతం క్రికెట్ అభిమానులను ఎంటర్ టైన్ చేసేందుకు కామెంటేటర్ గా అవతారం ఎత్తనున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో బాలకృష్ణ కామెంటరీతో అదరగొట్టనున్నట్లు స్టార్ స్పోర్ట్స్ ఇప్పటికే ప్రకటించింది. మార్చి 31న ప్రారంభమయ్యే ఐపీఎల్ ఓపెనింగ్ రోజున బాలకృష్ణ కామెంటరీ ఉంటుందని పేర్కొంది. కరోనా కారణంగా రెండేళ్ల పాటు టీమ్స్ సొంత గ్రౌండ్స్ తో పాటు..ఇతర వేదికల్లో మ్యాచ్లు నిర్వహించలేదు. అయితే ఈ సారి ఐపీఎల్ ఫ్రాంచైజీలోని సొంత మైదానంతో పాటు..ప్రత్యర్థి మైదానంలోనూ మ్యాచులు జరగనున్నాయి. మార్చ్ 31 నుంచి ఐపీఎల్ 16 స్టార్ట్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో..బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ సారి ఓపెనింగ్ సెర్మనీ గ్రాండ్‌గా నిర్వహించున్నాయి. ఈ ఓపెనింగ్ సెర్మనీలో తమన్నా, రష్మికతో పాటు..మరికొందరు బాలీవుడ్ యాక్టర్లు పాల్గొనబోతుండటంతో...ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# కొత్తకొత్తగా ఐపిఎల్ సీజన్

## పలు జట్లకు కొత్త కెప్టెన్లు




అహ్మదాబాద్,మార్చి29(సమ సమాజం): ఐపీఎల్ 2023 సీజన్ కొత్తగా ఉండబోతోంది. కొన్ని సంవత్సరాలుగా ఒకే జట్టును అంటిపెట్టుకొని ఉన్న టాప్ ప్లేయర్లంతా వేర్వేరు జట్లలో ఆడబోతున్నారు. కొందరు ప్లేయర్లు రిటైర్మెంట్ ఇస్తే.. మరికొందరు ప్లేయర్లను ఏ ఫ్రాంచేజీ కొనుగోలు చేయలేదు. అంతేకాకుండా.. సీజన్ లో నలుగురు కొత్త కెప్టెన్లు జట్లను నడిపించబోతున్నారు. సీజన్ లో ఉన్న పది జట్లలో ఏడుగురు టీమిండియా ప్లేయర్లకు కెప్టెన్ గా అవకాశం దక్కింది. సౌతాఫ్రికా లీగ్ లో సత్తాచాటి జట్టుకు టైటిల్ తెచ్చిపెట్టిన మాక్రమ్ ను నమ్మిన సన్ రైజర్స్.. ఐపీఎల్ లోనూ పగ్గాలిచ్చింది. గాయంతో దూరమైన శ్రేయస్ అయ్యర్ స్థానంలో నితిష్ రాణాకు కోల్‌కతా కెప్టెన్‌గా అవకాశం వచ్చింది. చాలా రోజుల తర్వాత డేవిడ్ వార్నర్‌ను ఢిల్లీ కెప్టెన్ గా చూడబోతున్నాం. పంజాబ్.. ధవన్ కు ఛాన్స్ ఇచ్చింది. రాజస్థాన్ రాయల్స్- సంజు శాంసన్, చెన్నై సూపర్ కింగ్స్- మహేంద్రసింగ్ ధోనీ, ముంబయి ఇండియన్స్- రోహిత్ శర్మ,ఇసిబి,డూప్లెసిస్, ఢిల్లీ నితీశ్ రాణ, హైదరాబాద్ ఆడమ్ మర్క్రమ్, పంజాబ్ శిఖర్ ధావన్, గుజరాత్ హార్థిక్ పాండ్యా, లక్నో కెఎల్ రాహుల్ నాయకత్వం వహించనున్నారు.

# సూపర్ అథ్లెట్ బామ్మ

## మూడు ఈవెంట్లలో బంగారు పతకాలు


న్యూఢిల్లీ,మార్చి29(సమ సమాజం): భగవానీ దేవి డాగర్‌కు 95 ఏళ్లు. ఆ బామ్మ ఓ సూపర్ అథ్లెట్. వయసు పెరుగుతున్నా.. మెడల్స్ కొట్టాలన్న కాంక్ష మాత్రం ఆమెలో తగ్గలేదు. ఈ ఏడాది పోలాండ్‌లోని టొరున్‌లో జరిగిన తొమ్మిదవ వరల్డ్ మాస్టర్ అథ్లెటిక్స్ ఇండోర్ చాంపియన్‌షిప్‌లో ఆమె సత్తా చాటింది. ఈ ఏడాది మూడు ఈవెంట్లలో ఆమెకు బంగారు పతకాలు లభించాయి. 60 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, డిస్కస్ త్రో ఈవెంట్లలో భగవానీ దేవికి గోల్డ్ మెడల్స్ దక్కాయి. ఆ బామ్మ గత ఏడాది కూడా వరల్డ్ మాస్టర్ అ÷-లథెటిక్స్ ఇండోర్ చాంపియన్‌షిప్‌లో మెడల్స్ సాధించింది. 2022లో ఒక గోల్డ్, రెండు బ్రాంజ్ మెడల్స్ ఆమె కైవసం చేసుకున్నది.




# నేడు విడుదలవుతున్న దసరా

## రిలీజ్‌కు ముందే భారీ బిజినెస్

నాని కెరీర్ లో అత్యంత కీలకమైన సినిమా 'దసరా' ఈ సినిమా శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 30 న విడుదల అవుతోంది. అయితే ఈ సినిమా ఎందుకు కీలకం అంటే, ఇది చాలా భారీగా విడుదల అవుతోంది, అలాగే భారీ బడ్జెట్ కూడా పెట్టారు, భారీ బిజినెస్ కూడా చేసింది. ఈ సినిమాకి ఎన్నడూ చెయ్యనంత ప్రచారం నాని చేసాడు. దేశంలో వున్న ప్రధాన నగరాలూ అన్నీ తిరిగేసాడు. హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ ఇలా చాల భాషల్లో ఈ సినిమా విడుదల అవుతూ ఉండటంతో నాని ప్రచారం కూడా ఒక్కడే తన బుజాల మీద వేసుకొని చేసాడు. అందుకే ఇది నాని కి కీలకమైన సినిమా. దీనికి కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించగా, కీర్తి సురేష్ ఇందులో కథానాయికగా చేసింది. ఇక ఈ సినిమా విడుదలకి ముందు ఎంత బిజినెస్ చేసింది అంటే, అది నాని కెరీర్ లోనే బెస్ట్ అని చెప్పొచ్చు. సుమారు రూ. 50 కోట్ల వరకు విడుదలకి ముందు ఈ సినిమా ని అన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్స్ కొన్నారు. నైజామ్ ఒక్క ఏరియాలోని ఈ సినిమా సుమారు రూ.13 కోట్లకు అమ్ముడయింది అంటే నాని తన మార్కెట్ ని ఎంతగా విస్తరించుకున్నాడో అర్థం అవుతోంది. ఇది నాని కెరీర్ లో నైజాం ఏరియా లో బెస్ట్ అని చూపొచ్చు. అలాగే ఆంధ్ర ఏరియా మొత్తం రూ.15 కోట్ల వరకు అమ్ముడుపోయింది. అలాగే సీడెడ్ కూడా రూ.6.5 కోట్ల వరకు వెళ్ళింది. కర్ణాటక రూ. 2 కోట్లు, నార్త్ ఇండియా మొత్తం రూ. 4 కోట్లు, తమిళనాడు, కేరళ కలిపి సుమారు రూ.1.5 కోట్ల వరకు బిజనెస్ చేసింది. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఓవర్సీస్ మార్కెట్ లో కూడా నాని సినిమా బాగానే అమ్ముడుపోయింది. ఓవర్సీస్ మార్కెట్ సుమారు రూ.6 కోట్ల వరకు వెళ్ళింది. అయితే ఇప్పుడు ఆసక్తికరం ఏంటి అంటే, ఈ సినిమా విడుదల అయ్యాక కలక్షన్స్ సూపర్ గా ఉండాలి. అలాగే విడుదల అయ్యాకా ఈ సినిమా రూ. 50 కోట్లు దాటి రెవిన్యూ రాబట్టాలి, అప్పుడే డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాత లాభాల్లో వుంటారు. మరి అంత రాబడుతుందా? అన్నది సినిమా విడుదల అయ్యాక చూడాలి. నాని అయితే చాల కాన్ఫిడెంట్ గా వున్నాడు, అందుకే కదా మరి అంతలా ప్రచారం చేసాడు. అయితే శ్రీరామనవమి పండగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సెలవు దినం కావటం తో, ఈ సినిమా మొదటి రోజు ఓపెనింగ్స్ అయితే బాగుంటుంది అని అనుకుంటున్నారు ట్రేడ్ అనలిస్ట్స్. అయితే ఆ తరువాత ఈ సినిమా ఎలా వుంది అన్న మాట మీద మిగతా రోజుల్లో రెవిన్యూ ఉంటుంది.





# దూకుడు మీదున్న రవితేజ

## దసరా కానుకగా టైగర్ నాగేశ్వర రావు చిత్రం

మాస్ మహారాజ రవితేజ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వచ్చిన చిరంజీవి సినిమా 'వాల్తేరు వీరయ్య'తో సూపర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. అన్నతో గొడవపడే తమ్ముడిగా ఆ సినిమాలో ఆకట్టుకున్నారు. అంతేకాకుండా ఈ సారి ఏప్రిల్ 7న 'రావణాసుర' తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సోలోగా ఈ ఏడాది ఓ హిట్టు కొట్టాలని ఉవ్విళ్లూరుతున్నాడు. దీనికి సంబంధించిన ట్రైలర్‌ని ఇటీవలే విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్‌ని అందుకుంది. దాంతో రావణుడిగా రవితేజ ఎలా ఉంటాడో చూడాలని ఆయన అభిమానులతో పాటు సినీ లవర్స్ అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో రవితేజ మరో కొత్త ఎనౌన్స్‌మెంట్‌తో వార్తల్లో నిలిచాడు. రవితేజ్ 'టైగర్ నాగేశ్వరరావు' అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. 'ది కాశ్మీర్ఫైల్స్', 'కార్తికేయ 2' చిత్రాలతో వరుస హిట్లు కొట్టిన అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ 1970లో స్టువర్ట్‌పురం అనే ఊళ్లో పేరుమోసిన దొంగ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతోంది. మొదటిసారి అధికారికంగా ఈ సినిమా గురించి ప్రకటించినప్పటి నుంచే ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఈ తరుణంలో ఈ చిత్రం గురించి మూవీ టీం క్రేజీ అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీని దసరా సందర్భంగా అక్టోబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. రవితేజ సోషల్ మీడియాలో ఓ పోస్టర్‌ని షేర్ చేశాడు. అందులో.. పొగలు కక్కుతూ వెళుతున్న రైలుపై కొరడా పట్టుకున్న ఓ వ్యక్తి కనిపిస్తున్నాడు. దానికి 'ఈ సంవత్సరం ఇది మనందరికీ చాలా ప్రత్యేకమైనది. వేట అక్టోబర్ 20న ప్రారంభమవుతుంది' అని క్యాప్షన్ రాసుకొచ్చాడు. ఇది చూసిన.. ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈసారి దసరాకి రికార్డులు బద్దలు కొట్టేయబోతున్నామంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా.. ఈ సినిమాలో రవితేజ సరసన నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి.. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ కాగా, మయాంక్ సింఘానియా సహ నిర్మాత వ్యవహరిస్తున్నాడు.

# నేటి నుంచి ఆదిపురుష్ ప్రమోషన్స్

## ప్రభాస్ హీరోగా రూపొందుతున్న పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్'. ఓం రౌత్ దర్శకత్వంలో టీ సిరీస్ సంస్థ

నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 16న విడుదల కానుంది. రామాయణం ఆధారంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ రాముడిగా, కృతి సనన్ సీతగా నటిస్తున్నారు. సైఫ్ అలీఖాన్ రావణుడిగా కనిపించనున్నాడు. శ్రీ రామ నవమి నుండి ఈ మూవీ ప్రమోషన్స్‌ను ప్రారంభించబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు ఓం రౌత్, నిర్మాత భూషణ్ కుమార్.. జమ్మూ కాశ్మీర్‌లోని వైష్ణో దేవి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు జరిపించారు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈనెల 30 నుండి ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. రిలీజ్‌కు మూడు నెలల ముందే ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తున్న టీమ్, దేశవ్యాప్తంగా రకరకాల ఈవెంట్స్‌తో సినిమాను ప్రమోట్ చేయడానికి ఎ÷-లాన్ చేస్తున్నారు. మరోవైపు సాలార్, ప్రాజెక్ట్ కె చిత్రాలతో పాటు మారుతి డైరెక్షన్‌లో ఓ సినిమా చేస్తున్నాడు ప్రభాస్.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in